బొమ్మకల్‌లోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

మాడ్గులపల్లి, డిసెంబర్ 6: ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల వర్షాలు కురుస్తున్నాయని, ఎప్పటికప్పుడు కాంటాలు వేయాలని సూచించారు. రైతులకు వెంటనే బిల్లులు అందేలా చూడాలని ఆదేశించారు. ఇప్పటివరకు కాంటా ప్రక్రియ ఎంత వేశారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉంటే అధికారులకు సమాచారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ జమీరుద్దీన్, డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎంసీఎస్ నాగేశ్వర్‌రావు, డీటీసీఎస్ జావీద్, సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి, ఏఈవో లావణ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా గాయిత్రి మహా యజ్ఞం

దేవరకొండరూరల్, డిసెంబర్ 6: మండలంలోని తాటికోల్ గ్రామంలో బుధవారం ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గాయిత్రి మహాయజ్ఞాన్ని గురుస్వామి ఎరుకల వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. తెల్లవారుజామున ఆంజనేయస్వామి కి అభిషేకాలతో పూజలు ప్రారంభించి అర్చకులు వేద మంత్రాలతో యజ్ఞాన్ని పూర్తి చేశారు. గ్రామం సుభిక్షంగా పాడిపంటలతో, సుఖశాంతులతో ఉండాలనే ఉద్దేశ్యంతో యజ్ఞం నిర్వహించినట్లు వెంకటయ్య తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నుంచి వచ్చిన సాధువులు గురుస్వాములు పొలగోని సైదులు, బాలస్వామి, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
COMMERCIAL PLOT MAIN ROAD 12X60 PEDDAVOORA (HLIYA TO 14 KM) NALGONDA DIST.
CON : 9247272429.
NLG-

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించదమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | పోచంపల్లి: 9182777638

హైవేపై అవస్థలు

- **నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారిపై సర్వీస్ రోడ్లు లేక ప్రజల పాట్లు**
- **రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగునీరు**

దామరచర్లలో ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు

దామరచర్లలో ఇష్టారాజ్యంగా వస్తున్న వాహనదారులు

దామరచర్ల, డిసెంబర్ 6: మండల కేంద్రంలో నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారి ఏర్పాటు చేసి ఏండ్లు గడుస్తున్నా ట్రాఫిక్ సమస్య తీరలేదు. ఇంతవరకు రోడ్డుకిరువైపుల సర్వీసు రోడ్లు, బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయలేదు. నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి పవర్‌ప్లాంటుకు నిత్యం వాహనాలు ఈకూడలి నుంచే ప్రయాణిస్తున్నాయి. దీంతో పాటుగా మండల కేంద్రం నుంచి 10 గ్రామాలకు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుంది. సర్వీసు రోడ్లు లేకపోవడంతో వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వెళ్తున్నాయి. ఇక బస్సుల కోసం వేచి ఉండాల్సిన ప్రయాణికులకు సరైన షెల్టర్ లేదు. ఎండనక.. వానక బస్సులకోసం రోడ్లపైనే గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహిస్తుంది. కిలోమీటరు పరిధిలో ఇదే పరిస్థితి. అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి

- **డీఈఓ భిక్షపతి**



త్రిపురారం: సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

త్రిపురారం, డిసెంబర్ 6: ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి (డీఈఓ) భిక్షపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధనను చేపట్టాలని అన్నారు. అలాగే ప్రభుత్వ యాప్‌లో విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల ఫలితాలను పొందుపరచాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు చేపట్టే బోధనలపై జిల్లా, రాష్ట్ర స్థాయిలో బృందాలతో పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, నోడల్ అధికారి రవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బోధనలో మెళకువలు పాటించాలి

దామరచర్ల: ఉపాధ్యాయులు బోధనలో మెళకువలు పాటించాలని దిలావర్‌పూర్ హెచ్ఎం కేతావత్ సైదానాయక్ అన్నారు. మండలంలోని దిలావర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ మండలాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల తెలుగు భాషా ఉపాధ్యాయుల సముదాయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం అభ్యసిస్తేనే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు తమ మేధస్సుకు పదను పెట్టి తెలుగుభాషలో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని కోరారు. రిసోర్స్ పర్సన్ గుడిపాటి కోటయ్య, ఉప్పల పద్మ, నందికొండ చంద్రయ్య, రావిరాల అంజయ్య, నాలుగు మండలాల తెలుగు భాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దామరచర్ల: మాట్లాడుతున్న దిలావర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సైదానాయక్

ఇన్‌స్పైర్‌లో విద్యార్థిని ప్రతిభ

మిర్యాలగూడ: 2022-23 విద్యా సంవత్సరంలో కేంద్రం తలపెట్టిన ఇన్‌స్పైర్ (జూనియర్ శాస్త్రవేత్త) ఆవిష్కరణలో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న మద్దెల వెన్నెల ప్రతిభ చాటిందని ఆ స్కూల్ హెచ్ఎం జయరాజన్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు గులాంజహంగీర్ బుధవారం తెలిపారు. వెన్నెల అనే విద్యార్థిని రూపొందించిన ఎలక్ట్రో మ్యాగ్నటిజం అనే ప్రతిపాదనకు ఎంపికైంది. ఈ విధానంలో ఎలక్ట్రిక్ ఫీల్డ్ ద్వారా మ్యాగ్నటిక్ ఫీల్డ్‌ను ఉత్పత్తి చేయడం, దీనివల్ల ఎలక్ట్రో క్రెన్స్‌లలో, రిఫ్రిజిలేటర్లలో, పవర్ ఫుల్ మోటార్స్, హై ఆర్‌పీఎంలలో ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం వారు ఉత్తమమైన ఆవిష్కరణగా ఎంపిక చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెలను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

- **బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్**

మిర్యాలగూడ, డిసెంబర్ 6: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మంత్రి వర్గంలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు గుర్తించాలని కోరారు. బీసీ డిక్లరేషన్ అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తానన్న బీసీ కుల గణనను ప్రారంభించి బీసీల విశ్వాసాన్ని పొందాలని అన్నారు. బీసీల ఆంకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలని సూచించారు. బంటు వెంకటేశ్వర్లు, అంజియాదవ్, రాంబాబు యాదవ్, వంశీ, వెంకటేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- **బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దస్రూనాయక్**

కొండమల్లేపల్లి, డిసెంబర్ 6 దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీతారామ చంద్రమౌళీశ్వర ఆలయంలోని రమావత్ దస్రూనాయక్-జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దస్రూనాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం దస్రూనాయక్ దంపతులను అయ్యప్ప మాలధారులు శాలువతో సన్మానించారు. గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, భూతరాజు సైదులు, సత్తయ్య, గణేష్, సైదులు, శివ, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.